# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం. 10/2022 తేది. 18-06-2022

**డియర్ కామ్రేడ్స్,** హైదరాబాద్.

మన రాష్ట్ర మహాసభలు తేది. 20-10-2021 నుండి 21-10-2021 వరకు నల్లగొండ జిల్లా యాదగిరి గుట్టలో నిర్వహించబడినవి. ఆ సమావేశములు జరుపుటలో కా॥ సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మరియు వారి బృందము ఏ లోటు లేకుండా వార్షిక సమావేశము జరుపుటకు సహకరించినారు. వారికి మరియు సహకరించిన కామ్రేడ్‌లకు మరొక సారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఇది మొదటి కార్యవర్గ సమావేశము, చాలా ముఖ్యమైనది. తొందరలో 9వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ జరుగనున్నది. మరియు మన ఆల్ ఇండియా సమావేశాలు కూడా జరుగునని తెలుస్తుంది. 3వ వేజ్ రివిజన్ సాధించుటకు ఆందోళనలు మొదలైనవి. మన బాధ్యత కూడా పెరిగింది. గత ఎన్నికలలో మనకు ఓట్లు ఎక్కువగా రావడము వలన కౌన్సిల్‌లో ఒక సీటు పెరిగింది, గుర్తించాలి. ఇప్పుడున్న ఉద్యోగులలో నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు సుమారుగా 33,000లు యుంటారు. కరోనా బారి నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాము. తేది. 31-03-2022 వరకు కరోనాతో 238 మంది ఉద్యోగులు మరణించారు. వారికి కరోనా ఫండ్ నండి 10 లక్షల చొప్పున 220 మంది కుటుంబీకులకు డబ్బులు వచ్చాయి. ఇంకా 18 మందికి ఇవ్వాల్సి యున్నది. కరోనా ఫండ్ ఏర్పడినప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులు ఒక రోజు జీతం విరాళంగా ఇచ్చారు. అది 11 కోట్లు కాగా బి.ఎస్.ఎన్.ఎల్. కూడా అదే మొత్తం అంటే 11 కోట్లు ఫండ్‌కు జమ చేసింది. 22 కోట్లు చనిపోయిన వారి కుటుంబాలకు చేరినవి. దీనికి సహకరించిన ఉద్యోగులకు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌కు ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. మరి మిగిలిన 18 మందికి పే చేయాల్సిన బాధ్యత బి.ఎస్.ఎన్.ఎల్. పై పెట్టారు. ఈ పద్ధతిని 31-03-2023 వరకు పొడిగించి ఈ మధ్య కాలంలో ఎవరైనా కరోనాతో మరణిస్తే ఎలా పే చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని 25-05-2022 న జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

2) ఈ మధ్య కాలంలో వాట్స్‌ప్ యోధులు ఒక వింత ప్రచారానికి తెర తీసారు. మనము ఓట్లు అడిగితే ఏమి సమాధానం చెప్పాలి? 3వ వేజ్ రివిజన్ రాలేదు, ప్రమోషన్ పాలసీలో మార్పులేదు, స్టాగ్నేషన్ పోలేదు, కారుణ్య నియామకాలు రాలేదు. మరియు పరీక్షలు కూడా జరుగుట లేదు. కామ్రేడ్! కరోనాతో 2 సం॥లు నష్టపోయాము. రివైవల్ ప్యాకేజ్ అని చెప్పి ప్రభుత్వం మనల్ని తప్పుదారి పట్టించింది. 70 వేలకు పైగా ఉద్యోగులు వి.ఆర్.ఎస్.తో వెళ్ళినారు. మన పోరాట పటిమ తగ్గింది. ఒకటి మాత్రం వాస్తవం. ఇప్పటి పరిస్థితులలో ఏ ఒక్క యూనియన్ ఒంటరిగా ఏమి సాధించలేదనేది గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వము చాలా బలంగా వున్నది. మీకందరికీ తెలుసు. వారికి కార్మికుల కన్నా పి.ఎస్.యు.ల ఆస్తులపై ప్రేమ ఎక్కువగా వున్నది. ఉన్న పలంగా పి.ఎస్.యు.లన్నింటిని మూసివేయాలనే తలంపుతో పావులు కదుపుదామని చూస్తున్నారు. ఎం.టి.ఎన్.ఎల్./ బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితి మీకందరికీ తెలిసిందే. ఎల్.ఐ.సి. , రైల్వేల పై కూడా వారి కన్ను పడింది. కావున కేంద్ర ప్రభుత్వ వైఖరి మారే వరకు మన హక్కులు నిలబెట్టుకొనుట ఒక సవాలుగా మారింది. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కూడా ఒంటెద్దు పోకడలతో వున్నది. కార్మికులన్నా కార్మికులసమస్యలన్నా వారికి ఒక లెక్కలో లేదు. దానికి దగ్గట్టుగా మనలో ఐక్యత కొంత కొరవడింది. ఇది వాస్తవం. ప్రతి ఒక్కరు "నేను" అనే భావనతో పోతున్నారు. అధికారులు కూడా బెట్టును పోకుండా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, బి.ఎస్.ఎన్.ఎల్. బాగుపడుటకు ఎవరేం చేయాలో తెలియజేయాలి. ఈ మధ్యలో మన సి.జి.ఎం. గారు అన్ని యూనియన్లను పిలిచి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇది మంచి పరిణామమే, అదే విధంగా క్రింది స్థాయి అధికారులు కూడా కృషి చేస్తే బాగుంటుంది.

3) కామ్రేడ్, బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత మనం సాధించినవి చాలా ఉన్నాయి. క్యాజువల్ మజ్దూర్లు, పార్ట్‌టైం, ఆయాల రెగ్యులరైజేషన్ నుండి మొదలు పెడితే, వి.ఆర్.ఎస్. తీసుకున్న వారికి కూడా గౌవర్నమెంట్ పెన్షన్ వచ్చుట వరకు సాధించాము. కానీ ఈ మధ్యలో కరోనా, వి.ఆర్.ఎస్., ప్రభుత్వం మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ విధానాల వల్ల చాలా దెబ్బతిన్నాము. అంతే గానీ, ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుదామనే వాదన అనవసరమని గుర్తిస్తారని భావిస్తాను. తప్పుడు ప్రచారాలు, బురదజల్లుట చాలా సులభమైన పని, దానికి ఫీజు ఉండదు. మరి సాధించడానికి మన కర్తవ్యాన్ని గుర్తు చేసిన వారే నా దృష్టిలో నిజమైన కార్మికులు. గెలుపు ఓటములు సహజము. అది చరిత్ర సత్యం. అధైర్యపడితే ఏమీ చేయలేము.

4) బి.ఎస్.ఎన్.లో ఇప్పుడు 62 వేలుగా ఉద్యోగులు వున్నారు. అందులో కొందరికి చాలా సర్వీసు వున్నది. అప్పటి వరకు ఈ కంపెనీని కాపాడుట మనందరి బాధ్యత. బి.ఎస్.ఎన్.లో అబ్జర్వ్ అయిన వారికి గవర్నమెంట్ పెన్షన్ ఉన్నది. మరియు బి.ఎస్.ఎన్.ఎల్. రిక్రూట్స్ పెన్షన్‌పై మన వైఖరి చెప్పుచున్నాము. వారికి సూపర్ అన్వేషన్ బెనిఫిట్ల గూర్చి పోరాడుదాం. వారి భవిష్యత్తుకు, పరీక్షలు, ప్రమోషన్లు చాలా ముఖ్యం. అవి సాధించాలంటే పటుత్వం కావాలి. దాని గూర్చి కృషి చేద్దాం. నిన్న మొన్ననే బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ "కన్‌సల్టెంట్"ను నియమించుటకు ఆఫర్లు పిలిచింది. వారికి లక్ష రూపాయలు జీతం ఇస్తామంటుంది. ఇతరత్రా ఖర్చుల క్రింద 25 వేలు కూడా ఇస్తామంటున్నది. కానీ బి.ఎస్.ఎన్.ఎల్.లో మిగిలివున్న ఉద్యోగుల పరిస్థితి గూర్చి, వారి పి.ఆర్.సి. / వేజ్ రివిజన్, మెడికల్ పరీక్షలపై దృష్టి పెట్టుట ప్రమోషన్

పాలసీని దురస్తు చేయుట, కారుణ్య నియామకాలపైవున్న బ్యాన్ ఎత్తివేయుట, దుబారా ఖర్చులను తగ్గించుటకై శ్రద్ధ చూపకపోవుట విచారకరం. ఇట్టి పరిస్థితులలో మనం చేయాల్సింది చెప్పకుండా ఎదుటి వారి తప్పులు గొప్పలుగా చెప్పుట ఈ మధ్యలో పరిపాటి అయ్యింది. ఆ విధంగా ప్రచారం చేస్తున్న వారిని కట్టడి చేయకుండా వారికి ఊతనిస్తున్న వారి పరిస్థితి చూస్తే బాధగా అనిపిస్తుంది.

5) బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన తరువాత ఎన్.ఎఫ్.టి.ఇ.కి 2004 వరకు గుర్తింపు ఉన్నది. ఆ తరువాత 9 సంవత్సరములు ఒకే యూనియన్ రాజ్యమేలింది. 2013 నుండి మనకు గుర్తింపు తిరిగి వచ్చింది. 9 సం॥లలో జరిగిన చాలా తప్పిదాలను కొంత వరకు సరి చేశాము. కాని స్టాగ్నేషన్‌పై అనుకున్నది సాధించలేదు. దీనికి కారణం 2వ వేతన ఒప్పందం దానిలో ఎన్.ఎఫ్.టి.ఇ.కి భాగస్వామ్యం లేదు. ఒకసారి వేతన ఒప్పందం జరిగితే దానిలో మార్పులు జరగాలంటే క్యాబినేట్ అప్రూవల్ కావాలి. కానీ కొందరు మిత్రులు వారి తప్పును చెప్పుకోక ఎన్.ఎఫ్.టి.ఇ.పై బురదజల్లుట మొదలైనది. దీనికి ఎన్.ఎఫ్.టి.ఇ. కూడా కారణమని ప్రచారం చేస్తున్నారు. అది వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. 2వ వేజ్ రివిజన్ చేసిందేవరు? దానిపై సంతకాలు చేసిందెవరు? 78.2% ఐ.డి.ఎ.పై ఆర్డర్లు వుండగా కూడా 68.8%పై వేతన ఒప్పందం చేసిందెవరు? స్కేల్స్ నిర్ణయించేటప్పుడు ఎగ్జిక్యూటివ్‌ల పే -స్కేళ్ళ స్పాన్ 25 సం॥లు వుంటే నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు పే-స్కేళ్ళ స్పాన్ 21 సం॥లకే సంతకం చేసిందెవరు? అవి చెప్పకుండా పై రాద్ధాంతం చేయుట వారికి వెన్నుతో పెట్టిన విద్య. దాని కారణంగా, ఎక్కువ మందికి స్టాగ్నేషనులు వచ్చినవి, ఇది నిజం కాదా? మరియు ఆలోచన లేని ఎన్.ఇ.పి.పి.ని తెచ్చిందెవరు? అది గుర్తు ఎరుగక మాట్లాడుట విచారకరం. స్టాగ్నేషన్ పోవాలంటే 3వ వేజ్ రివిజన్ రావాల్సిందే. అందుకు కృషి చేస్తున్నాము. 2వ వేజ్ రివిజన్ తప్పుడు నిర్ణయం వలన వేలాది మంది కార్మికులు స్టాగ్నేషన్‌తో వి.ఆర్.ఎస్. తీసుకున్నారు. ఇది వాస్తవం కాదా?

6) ఇప్పుడు మన ముందున్న సమస్యలు 3వ పేజ్ రివిజన్‌ను సాధించుట, న్యూ ప్రమోషన్ పాలసీ తెచ్చుట, టి.టి., జె.ఇ., జె.ఏ.ఓ పరీక్షలు నిర్వర్తింపచేయుట, కారణ్య నియామకాలపై వున్న బ్యాన్‌ను ఎత్తివేయించుట, తేది. 01-10-2000 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లోకి వచ్చిన వారందరికీ పూర్తి పెన్షన్ ఇప్పించుట మరియు ఇంకా మిగిలివున్న క్యాజువల్ మజ్దూర్లను రెగ్యులర్ చేయించుట ముఖ్యమైనవి. కావున దీనిపై కేంద్ర యునియన్ కార్యాచరణ మొదలు పెట్టింది. అంతే కాని, అధైర్య పడాల్సిన పనిలేదని నా విజ్ఞప్తి. దీనికి తోడు బి.ఎస్.ఎన్.ఎల్.ను ఆర్థికంగా ముందుంచుటలో మన వంతు పాత్రను నిర్వహిస్తామని ప్రతిజ్ఞపూనుదాము.

7) ట్రాన్స్‌ఫర్ల విషయంలో సి.జి.ఎం. గారితో మాట్లాడినాము. తొందరలో అది ఒక కొల్లిక్కి రాగలదని తెలుస్తుంది. అయినా ఈ మధ్యలో పిక్ & చ్యూస్ పద్ధతిలో ఆర్డర్లు ఇచ్చారు. ఇది సరికాదని, అధికారులకు తెలియచేశాము. పద్ధతిలో మార్పు రాకుంటే ఆందోళన చేయాల్సిన అవసరమున్నది.

8) తేది. 11-05-2022న ఖమ్మం జిల్లా, కార్యవర్గ సమావేశం కా॥ చలపతి రావు గారి అధ్యక్షతన జరిగింది. దానితో పాటు కా॥ వై.వి. రావు గారి స్మృతి సందర్భముగా ఖమ్మం జిల్లా యూనియన్ ఒక సంతాప సమావేశాన్ని కూడా జరిపింది. ఈ సమావేశంలో వారి కుటుంబ సభ్యులు కూడా వచ్చినారు. సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి, హైదరాబాదద్ జిల్లా కార్యదర్శితో పాటు కా॥ జగన్నాథరెడ్డి, కా॥ మోహన్ రావు, కా॥ దేవేందర్ గార్లు (నల్గొండ) మరియు ఖమ్మం జిల్లా లోని సీనియర్ కామ్రేడ్లు హాజరై కా॥ వై.వి. రావు గారు చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఆ తరువాత జిల్లా కార్యవర్గ సమావేశంలో స్టాఫ్ సమస్యలు, ఆర్గనైజేషన్‌పై చర్చ జరిగింది. కా॥ దర్గారావు జిల్లా కార్యదర్శి గారు, అన్ని విషయాలపై వివరంగా తెలియజేసినారు. సమావేశానికి వచ్చిన అతిధులు కార్యవర్గ సభ్యులు కూడా ప్రసంగించారు. కా॥వై.వి. రావు గారి కుటుంబం ప్రస్తుతం చాలా కష్టాలలో వున్నది. వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు అందరం సహకరిద్దాని తెలియజేస్తూ, వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

9. బిజినెస్ ఏరియా కాన్సెప్ట్ వచ్చిన తరువాత కౌన్సిల్లు జిల్లాల వారిగా కాకుండా బిజినెస్ ఏరియా పద్ధతిలో జరుపుటకు పేర్లు ఇవ్వాలని సర్కిల్ ఆఫీస్ సూచించింది. ఇప్పటికే కౌన్సిల్ సమావేశం జరుగుట లేదు. పై కాన్సెప్ట్‌ను అడ్డుపెట్టుకొని కౌన్సిల్ నడువకుండా చేస్తారని అనుమానం వున్నది, గ్రహించాలి.

10) తేది. 10-06-2022న 3వ వేజ్ రివిజన్‌పై 3వ సమావేశం జరిగినది. దానిలో ఏ నిర్ణయాలు జరగలేదు. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ తిరిగి పాత పాటనే పాడుట మొదలుపెట్టినది. బి.ఎస్.ఎన్.ఎల్. లాస్‌లో వున్నదని, ప్రతి నెల సుమారు 800 కోట్లు నష్టాలలో కనబడుతున్నదని చెపుతున్నారు. అందుకే 5% ఫిట్‌మెంట్‌తో 3వ వేజ రివిజన్ ఇచ్చుట కష్టమని చెబుతున్నది. దానిపై యూనియన్ వారు స్పందిస్తూ కొద్ది రోజులలో బి.ఎస్.ఎన్.లో 4జి ని ప్రారంభించనున్నారు, ప్రైవేట్ వారు టారీఫ్‌ను పెంచడంతో చాలా మంది బి.ఎస్.ఎన్.ఎల్.కు మారుతున్నారు. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న డాట్ అధికారులకు 7 సి.పి.సి. ప్రకారం అన్ని సౌకర్యాలు వచ్చినవి. అని మేనేజ్‌మెంట్‌తో సుదీర్ఘంగా చర్చించిన ఫలితం లేకుండా సమావేశం ముగిసింది. ఇప్పుడు గడ్డు పరిస్థితి వచ్చింది. కావున అందరు సమిష్టిగా ఉద్యమాలు చేయక పోతే 3వ వేజ్ రివిజన్ వచ్చుట అంత సులభం కాదని గ్రహించాలని విజ్ఞప్తి.

11) బి.ఎస్.ఎన్.ఎల్.లో నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ల గుర్తింపు గురించి అక్టోబర్ 12 న సీక్రేట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగును. అక్టోబర్ 14న ఫలితాలు తెలుస్తాయి. జూలై 4న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. ఆగస్టు 4 వరకు పోటీ చేయాలనుకున్న యూనియన్లు ధరఖాస్తు చేసుకోవాలి.' కావున మీ అందరికి విజ్ఞప్తి. మీరందరూ శక్తి వంచన లేకుండా పనిచేసి, మన యూనియన్‌ను భారీ మేజార్టీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.